22వ కథ

# దక్షిణం వైపు వాటా

## శృంగార కథా మాలిక

కాలాన్ని వెనక్కి తిప్పలేనందుకు రాజమ్మకు కోపం వచ్చింది. 'ఎక్కువగా అక్కర్లేదు, కనీసం మూడు నెలలు వెనక్కి తిప్పినా చాలు' అనుకొంది. ఆ రోజు తను గిరికి నీతులు చెప్పకుండా ఉంటే సరిపోయేది. ఏదో గొప్పగా చెప్పి ఆ దారి తన చేతులారా తనే మూసేసుకొంది. అయినా తనకి మాత్రం ఏం తెలుసు? భర్త ఈశ్వర్రావు ఇటువంటి సలహా ఇస్తాడని? పెళ్లయి ఆర్నెల్లవుతున్నా తనకు అతను సరిగ్గా అర్థం కాలేదనిపించింది.

తను అతని ప్రేమలో పడినప్పుడే అతను స్పష్టంగా చెప్పాడు - 'చూడు రాజూ, మన కులాలు వేరు. రెండు వైపుల వాళ్లూ ఒప్పుకోరు. ఇక్కణ్నుంచి పారిపోయి వేరే ఊరు వెళ్లి పెళ్లి చేసుకోవాల్సిందే. గొప్పలు చెప్పను. ఇంటరు దాకా చదివేను. కష్టపడి పని చేయగలను. పెళ్లానికి తిండి పెట్టగలనన్న ధీమాతోనే నిన్ను నాతో రమ్మంటున్నాను. వీళ్లందరికీ దూరంగా వేరే ఊరెళ్లి కలో, గంజో తాగి బతుకుతాం. ఏవో ఆశలు పెట్టుకొని నాతో వచ్చి తరువాత బాధపడవద్దు' అన్నాడు.

ఎంత ప్రాక్టికల్‌గా మాట్లాడేడో అని మురిసిపోయింది ఆనాడు. అతని వెంట వచ్చేసింది. ఈ ఊళ్లో ఈ వాటాలో కాపురం పెట్టారు. తన తల్లిదండ్రులూ, అతని తల్లిదండ్రులూ తిరిగొస్తే చంపుతామని కబురు పెట్టారు. ఫర్వాలేదనుకొన్నారు తనూ, భర్తా.

ఈశ్వరరావు నిజంగా కష్టపడ్డాడు. సరైన ఉద్యోగం ఏదీ దొరకలేదు. దొరికినది నిలవలేదు. అప్పులు చేయాల్సి వచ్చింది. చివరికి సరదాగా నేర్చుకున్న డ్రమ్స్ వాయించే విద్య అక్కరకు వచ్చింది. ఓ నైట్ క్లబ్బులో మ్యూజిక్ వాయించే బృందంలో డ్రమ్స్ వాయించే పని దొరికింది.

అవి నైట్ క్లబ్బులయినా క్లబ్బులనరు. హోటల్స్ అంటారు. అక్కడ జరిగేవి కాబరే డాన్సులయినా వాటిని జానపద నృత్యాలన్న పేరుతో పిలుస్తారు. వాళ్లు డాన్సు చేస్తుంటే వీళ్లు వెనకాల పాట పాడడం, వాయిద్యాలు వాయించడం. రాత్రి రెండు గంటలవుతుంది ఇల్లు చేరేసరికి. కానీ భోజనానికి లోటు లేదు. పైన డబ్బు కూడా ముదుతోంది. కానీ నిరుద్యోగ కాలంలో చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టగా చాలా తక్కువ మిగులుతోంది. ఏదో కాలక్షేపం అయిపోతోంది- తను చాలా పొదుపుగా ఉండటం వలన.

ఎప్పటికైనా భర్తకు మంచి ఉద్యోగం వచ్చేలా చేయమని తన దేవుడికి పూజలూ, పునస్కారాలూ చేస్తూండగానే క్లబ్బులో ఒక డాన్సర్ ఆత్మహత్య చేసుకొంది. ఆమె స్థానంలో అంగసౌష్టవం బాగా ఉన్న వారెవరైనా ఉన్నారా అని చూస్తున్నారట. ఓ రోజు భర్త అన్నాడు- "నిన్ను మా మేనేజర్ గారు ఎక్కడో చూసారట, మన క్లబ్బులో డాన్సు చేయించకూడదా, డాన్సుకి అయిదు వందలిస్తాను అన్నాడు".

బాసూ ప్రసాద్

"అనడానికి వాడికి సిగ్గులేకపోతే వినడానికి మీకైనా ఉండాలి."

"నిజమే. అందుకే నాలుగు రోజులుగా వాడు అంటున్నా చీదరించుకుని వచ్చేశా. కానీ తరువాత అనిపించింది. ఒకలా ఆలోచిస్తే అది కరక్టేనని. అయిదు వందలు తక్కువ సొమ్ము కాదు. ప్రొఫెషనల్స్‌కే అంత ఇవ్వరు. వారానికి రెండుసార్లు డాన్సు అంటే నెలకు నాలుగు వేలు. పైగా కస్టమర్లు ఇచ్చే డబ్బులో వాటా. నా జీతంలో మనం వడ్డీ కట్టగలమే కానీ అప్పుల ఊబిలోంచి బయట పడలేం. ఇలాటి డబ్బు వస్తేనే అప్పులు తీరతాయి. వడ్డీ కట్టే డబ్బు మిగిలితేనే మనకు కడుపు నిండా తిండీ, ఒంటికి బట్టా సరిగ్గా అమరుతాయి."


"ఇంతకంటె ఇంకో పని చేస్తే ఇంకా ఎక్కువ డబ్బులు వస్తాయి."

"ఆవేశపడకు. ఆ పనికీ, దీనికీ సంబంధం లేదు. అది అనారోగ్యాలకు దారి తీస్తుంది. రోగాలొచ్చాక సంపాదించినదంతా మందులకు పోతుంది. దానికి నువ్వొప్పుకున్నా నేనొప్పుకోను. ఇదేమిటి? సౌందర్య ప్రదర్శన. సృష్టిలో ప్రతి జీవీ చేసేదే. నువ్వు చీర కట్టుకున్నా జబ్బలూ, పొట్టా ప్రదర్శిస్తావు. దీనిలో ఇంకా కాస్త ఎక్కువ చూపుతారు. అంతే.

ఇంకొకటి గమనించు. కృష్ణకు స్నానానికి వెళితే అనేక వేల మంది ముందు బట్టలు మార్చుకుంటావు. ఏ సందేహం లేకుండా. ఎందుకు? వాళ్లెవరూ నీకు తెలీదు కాబట్టి. ఇంట్లో వాళ్ల ముందు పైట జారితే సిగ్గుపడతావు. అంటే ఏమిటర్థం? తెలియని వాళ్ల ఎదుట శరీరం ప్రదర్శించినా ఏమీ కించపడవు. అక్కడ క్లబ్బులో మన లెవెలు మనుషులు, మన పరిచయస్తులు ఎవరూ రారు. అంతా హైక్లాసు వాళ్లే.

అర్థం చేసుకో. వచ్చిన వాళ్ళు మిగతా భాగాల కేసి

వెర్రిగా చూస్తూంటారు. కాబట్టి మొహాన్ని పట్టించుకోరు. పట్టించుకున్నా గుర్తుంచుకోరు. తాగి ఉంటారు. లైట్లు వేసీ ఆర్పుతూ ఉంటారు. పైగా నీ మొహానికి మేకప్ చేస్తారు. మెరిసే బిళ్లలు.



ఒంటిమీద అద్దుతారు. చీరలో నిన్ను చూసిన వాళ్లు నిన్ను అక్కడ ఎలా ఊహిస్తారు?

పైగా నీకేదీ జరక్కుండా నేను అక్కడే వుంటాను. కస్టమర్లు వెర్రివేషాలిస్తే తన్నడానికి గూండాల్ని సర్వర్లుగా పెట్టాడు మా మేనేజరు. ఎవడూ నీతో బేరలాడలేదు. నీ ఇష్టం లేకుండా ఎవడైనా ఒంటిమీద చెయ్యేసాడా ఒక్క సైగ చెయ్యి, పరిగెత్తుకు వస్తాను. అవసరమైన సందేహాలు పెట్టుకొని అవకాశం చెడగొట్టుకోవద్దు. సర్కస్‌లో చూడు, ఎంత చిన్న గుడ్డలేసుకుని ఆడాళ్లు ఫీట్లు చేస్తారో. వాళ్ల మొగాళ్ళు, పిల్లలు అందరూ సర్కస్‌లోనే ఉంటారు. ఎవరూ తప్పుగా అనుకోరు. నువ్వు ఆలోచించి సరేనన్న తర్వాతనే మాట ఇస్తాను. బలవంతం ఏమీ లేదు."


ఆలోచించగా, ఆలోచించగా ఈశ్వర్రావు చెప్పిన ప్రతిమాటా నిజమేననిపించింది. పది రోజులు పోయాక రోసీ పేరుతో డాన్సులు మొదలెట్టింది. ఏదో రెండు రోజులు ప్రాక్టీసిచ్చి డాన్సు చేసేయమన్నారు. ఎంత బాగా ఒళ్లు ఊపగలిగితే అంత చప్పట్లు. తన అందానికి ఇంత గుర్తింపు వస్తున్నందుకు ఒక విధంగా సంతోషంగానే ఉంది. అందాలన్నీ చీరలో దాచేస్తే ఎవరికి తెలుస్తుంది? ముందులో కస్టమర్ల దగ్గరకి వెళ్లేది కాదు. కానీ వాళ్లు గోలచేసేవారు. ముఖ్యంగా ఒక బట్టతల ముసలాయనకి తనంటే మహా వెర్రి. తను డాన్స్ చేసినంతసేపూ ఆయనా గెంతుతాడు.

భయం భయంగానే కస్టమర్ల టేబుల్స్ దగ్గరికి వెళ్లింది. వాళ్లు డబ్బులిచ్చేవారు. కానీ మరీ వెర్రివేషాలేసేవారు కారు. బుగ్గ ముట్టుకోవడం, తొడమీద రాయడం, పిరుదుల మీద తట్టడం అంతే! రోడ్డుమీద మన మానాన మనం పోతున్నా ఎవరో ఒక ఆకతాయి వాళ్లు ఇలా టిపి చేస్తూనే ఉంటారు. ఇక్కడి వాళ్లే నయం మృదువుగా చేస్తారు.

దీనివల్ల సంపాదన బాగానే పెరిగింది. అప్పులు తీరుతున్నాయి. మొగుడికి సాయంత్రం షిఫ్టులు కాబట్టి రాత్రి రెండు గంటలకు వస్తాడని పక్కవాళ్లకి చెప్పేది ఇన్నాళ్లూ. తనూ అతనితో బయటకు రావడం చూసి 'ఏమిటి విషయం' అని అడిగారు ఒకరిద్దరు. ఒక్కదాన్నీ పడుకోవడానికి భయపడి బంధువులింటికి వెళ్లి పడుకుంటున్నాననీ, ఆయన డ్యూటీ నుంచి తిరిగొస్తూ తీసుకొస్తున్నాడనీ చెప్పింది.

సంపాదన పెరగడంతో పాపభీతీ పెరిగింది. తప్పు చేస్తున్నామేమోనన్న భయమో ఏమో గానీ పూజలూ, ఉపవాసాలూ చేయాలనిపిస్తోంది తనకు. దానివల్ల చుట్టుపక్కల వాళ్ళకి తనంటే మంచి ఇమేజి పెరిగింది. తనను ఎవరూ మరోలా ఊహించలేరు. జీవితం సజావుగా నడుస్తూండగానే ఓ రోజు తను డాన్సు చేస్తుండగా క్లబ్బులో గిరి కనబడ్డాడు.

గిరి పడమటి వైపు వాటాలో కుర్రాడు. డిగ్రీ అయిపోయింది. బాంక్ పరీక్షలకు కదుతున్నాడు. తెలివైనవాడు. చురుకైనవాడు. వచ్చి తనతో స్నేహపూర్వకంగా మాట్లాడుతుంటాడు. తన ఈడు వాడే అయినా తనని 'మీరు' అంటాడు. పెళ్ల



యిందన్నదానివని గౌరవమేమో. తను మాత్రం 'నువ్వు' అంటుంది– ఆత్మీయత కొద్దీ. వాళ్ల అమ్మా నాన్నా ఉన్నవాళ్లేమీ కాదు. బహుశా డబ్బున్న ఫ్రెండ్ ఎవడైనా పార్టీ ఇస్తానని తీసుకొచ్చాడేమో.

చూడగానే తనకు కాళ్లు వణికాయి. నెర్వస్‌నెస్ తగ్గించుకొని 'అతను నన్ను గుర్తుపెట్టలేదులే' అని తనకు తాను నచ్చచెప్పకుంటూ డాన్సు చేసింది. కావాలనే దగ్గరకు వెళ్లడం మానేసింది. తక్కిన డాన్సర్లు అంతమంది ఉన్న అతను నోరు తెరుచుకొని తనకేసే చూస్తూ ఉన్నాడు. అంతా బాగానే చేసింది. కానీ ఆఖర్లో బ్రా తీసి విసిరేసి చీకట్లో లోపలికి పరిగెత్తే ఘట్టంలో మాత్రం తొట్రుపడింది. బ్రా పూర్తిగా తీయలేదు. ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు భర్త అడిగేడు. "ఇవాళ అదోలా వున్నావేం?" అని. "ఒంట్లో బాగాలేదు" అంది. "అయ్యో, చెప్పలేకపోయావా? షో మానేసి ఉండాల్సింది. ఓసారి కుదరదంటే కొంపేం మునిగిపోదు" అన్నాడు అతను జాలిగా. అతను వెనకగా కూర్చోవడం వలన ప్రేక్షకులు కనబడరు.

కానీ కొంప మరోలా మునిగింది. గిరికి రోసీ అంటే వ్యామోహం పట్టుకుంది. ఉన్మాదం అని కూడా అనవచ్చేమో. మర్నాడు తన దగ్గరకు వచ్చి అవీ, ఇవీ మాట్లాడి 'మీరు ఏమీ అనుకోనంటే ఒక విషయం చెప్పనా? నిన్న రాత్రి మావాళ్ళు లాక్కెళితే జీవితంలో మొదటిసారి నైట్‌క్లబ్బుకి వెళ్లాను. అక్కడ రోసీ అనే అమ్మాయి డాన్స్ చేసింది. అద్భుతం అనుకోండి. అలాంటి అందం ఇంకెక్కడా చూడలేదు. పెర్‌ఫెక్ట్ బాడీ. తమాషా ఏమిటంటే ఆ అమ్మాయికి మీ పోలికలు కొన్ని వున్నాయి. కానీ నేచర్‌లో చూడండి ఎంత తేడాయో. మీరు ఆదర్శ గృహిణి. భక్తీ, అదీ ఎక్కువ. చూస్తే గౌరవం కలుగుతుంది. ఆమె– ఓ డాన్సరు. చూడగానే కసిరేగుతుంది. ఒళ్లు వశం తప్పతుంది. తమాషాగా వుంది కదూ! నా మట్టుకు నా ఆ అమ్మాయంటే భలే ఇష్టంగా వుంది. టిక్కెట్టు వంద రూపాయలు– టేబుల్ ధార్జితో కలిపి. తిండి పెద్దగా బాగుండదు. కానీ తిండి గురించి ఎవడెళతాడు? ఎలాగైనా ఓ వంద రూపాయలు సంపాదించి మళ్లీ ఇవాళ వెళతాను. ఆ అమ్మాయిని చూడకుండా వుండలేను."

అప్పచేసో, తండ్రీ పరీక్షలు కట్టడానికి ఇచ్చిన డబ్బు తగలేసో గిరి క్లబ్బుకి వెళ్లేవాడు. కానీ తను డాన్సు చేసేది వారానికి రెండు రోజులే. ఆ విషయం తనంతట తాను చెప్పలేదు కదా. డబ్బు తగలేసి వెళ్ళడం, ఆమె కనబడలేదని వచ్చి మొహం వేళాడేసుకుని కూచోవడం. పరీక్ష కూడా నిర్లక్ష్యం చేయడం మొదలెట్టాడు. తను చాలా మథనపడేది. 'ఫలానా రోజు వెళితేనే ఆమె కనబడుతుంది' అని చెప్పి అతని డబ్బు వృధా కాకుండా చూడాలని పించేది. చెబితే నీకెలా తెలుసంటాడు. భర్తను ఇన్నాళ్లూ గమనించి వుండడు. అర్ధనగ్నంగా అమ్మాయిలు కనబడుతూ వుంటే డప్పులు, డ్రమ్ములు




వాయించేవాళ్ళను ఎవరు చూస్తారు? భర్త చెప్పాడని చెప్తే?... అదీ ప్రమాదమే, క్రమంగా రోసీ తనేనని తెలుసుకోవచ్చు.

ఓరోజు అతను వెళుతున్నానని చెప్పాడు. కష్టపడి డబ్బు సంపాదించేట్ట. అతనిమీద జాలివేసి మొగుడితో ఏదో చెప్పి తన వంతు కాకపోయినా ఆరోజు వెళ్ళి డాన్సు చేసింది. అతని టేబుల్ దగ్గరకు వెళ్ళింది ధైర్యం తెచ్చుకుని. తనను ముట్టుకుని పులకరించిపోయేడు.

మర్నాడు అతను వచ్చి రోసీ తనమీద కనబరచిన ఆదరం గురించి గొప్పగా చెబుతుంటే తనకెంతో గొప్పగా అనిపించింది. తన గురించి ఇంతలా కొట్టుకుపోయే ప్రాణి– అదీ చదువుతున్నవాడు, తెలివైనవాడు– ఉన్నందుకు. అందగాడు కూడా. దగ్గరకు లాక్కుని గట్టిగా ముద్దుపెడదామా... అనిపించింది. పతివ్రత అవతారంలో వుండగా ముద్దాడితే మూర్ఛపోతాడేమో! తనే రోసీ అని చెప్పేద్దామన్న కోరిక బలంగా పుట్టింది. బలవంతంగా అణచుకోవాల్సి వచ్చింది.

కానీ పదిహేను రోజుల తరువాత మాత్రం ఆ రోజు అణచుకోలేకపోయింది. మర్నాడు గిరి బాంక్‌లో సెలక్టయేందుకు టెస్టు రాయాలి. బాగా ప్రిపేరయ్యేడు కానీ రోసీ ఈ మధ్య కనబడలేదన్న దిగులుతో డిప్రెస్ అయిపోయాడు. పరీక్షకు వెళ్ళనని కూచున్నాడు. కౌమారప్రాయంలో ఇలాంటివి సహజం. కానీ ఇతను టీన్స్‌లోకి వచ్చినా ఆ లక్షణం పోలేదన్నమాట. చేతిలో డబ్బులేదట. "ఓ వంద రూపాయలు అప్పివ్వండి" అని అడిగేడు. "ఇవ్వవచ్చు, ఇచ్చినా రోసీ ఇవాళ రాకపోతే?" అని అడిగింది. "నా ప్రేమ శక్తిని తక్కువగా అంచనా వేయకండి. ఇవాళ ఆమె వస్తుంది. రాకపోతే పరీక్షకే వెళ్ళను. నా భవిష్యత్తు నాశనం అయినా సరే" అన్నాడు. ఇక అతని జీవితం కాపాడవలసిన అవసరం వచ్చిందనుకుంది. "నువ్వు రాత్రి పదిన్నరక్కడా వెళ్ళాల్సింది. పదిగంటలకు మా ఆయన వెళ్ళిపోయాక రా. డబ్బులిస్తా. అప్పటిదాకా బాగా చదువుకో" అంది.

అతను వచ్చేక లోపలికి తీసుకెళ్ళి మధ్య గదిలో కూర్చోబెట్టింది. కళ్ళు మూసుకోమంది. అప్పటికే వస్తువులన్నీ ఓ మూలగా సర్దేసి జాగా ఖాళీచేసి పెట్టింది. టేప్ రికార్డర్‌లో సన్నగా మ్యూజిక్ పెట్టి, చీర విప్పేసి, కేబరే వేషంలో తన ఇంట్లో వస్తువులతోనే మేకప్ చేసుకుంది. లైటు ఆర్పేసి, బెడ్‌రూమ్ లైటువేసి కళ్ళు తెరవమంది. అతను కళ్ళు తెరిచి నోరు వెళ్ళబెట్టి అలాగే వుండిపోయాడు. ఒక పాట పూర్తయ్యేవరకు కదలలేదు. మెదలలేదు. పాట అవగానే మాత్రం వచ్చి కాళ్ళమీద పడ్డాడు.

"ఏమిటిదంతా?" అన్నాడు. "అర్థం కాలేదా? రాజమ్మే రోసీ. అందుకే ఆ పోలికలు. సరిగ్గా చూసుకో" అంటూ ఇంకో రెండు డాన్సులు, చేసింది. గిరి ఉత్సాహం , పట్టనలవి కాదు. ఏం చెయ్యాలో తెలియలేదు ముందు. తర్వాత తాను అతనిదగ్గరికెళ్ళి నిలవగానే తొడల్ని కౌగలించుకుని "నా రోసీ" అన్నాడు. విడిపించుకుని "కాదు, రాజమ్మ. పతివ్రత రాజమ్మ. ఇప్పుడర్థమయిందా? కార్యేషు దాసీ, శయనేషు వేశ్యా' అని మనవాళ్ళెందుకు అన్నారో! ప్రతి స్త్రీకి రెండు రూపాలుంటాయి. భర్తకు రెండు విధాల ఉపయోగపడాలి" అంది తను. "ప్రతి ఆడదీ ఇలాగే వుంటుందంటే నేను నమ్మను. నీకు రెండింట్లోను ప్రావీణ్యత వుంది. నాకు నువ్వు కావాలి" అంటూ మళ్ళీ కౌగలించుకుని ముద్దుపెట్టబోయేడు.

"తప్పు, నేను ఇంకొకరి భార్యను. నీకు కాబోయే భార్య కూడా నా వంటిదే అయివుంటుంది. నువ్వు మలచుకోవడంలో వుంది. పరీక్ష బాగా రాసి మంచి ఉద్యోగం తెచ్చుకుంటే మంచి డబ్బున్న భార్య వస్తుంది. నువ్వు ఎలా కావాలంటే అలాగ ఆమెను ఆడించు. ఆనందించు"

గిరి ఒప్పకోలేదు. డబ్బు ముఖ్యం కాదన్నాడు. అందరూ తనలా వుంటారన్న గ్యారంటీ ఏముందన్నాడు. ఉన్నా తనకక్కర్లేదన్నాడు. తనే కావాలన్నాడు. తన కథంతా చెప్పినా 'గతం అనవసరం' అన్నాడు. తను నచ్చచెప్పగా వెళ్ళి పరీక్ష రాసేడు. సెలక్టయ్యేడు. ఇంటర్వ్యూ కూడా జరిగింది. అదీ పాసయ్యేడు. వేరే ఊళ్లో పోస్టింగు వేస్తారట. ఆర్డరు కోసం కాచుకుని వున్నాడు.

ఈలోపు మొగుడు ఒక కొత్త ఆలోచన చేశాడు– అతని దగ్గరకు ఓ కుర్రాడు వచ్చి ఓ ప్రతిపాదన చేశాట్ట. తన డాన్సంటే పడిచచ్చే ముసలాయన అతన్ని పంపించాడట. క్లబ్బులో డాన్సు మానేసి ఆ ముసలాయన ఒక్కడి కోసమే వాళ్ళింట్లో చేయాలిట. భర్త కూడా దగ్గర వుండకూడదట. కావాలంటే డ్రాయింగ్ రూమ్‌లో వెయిట్ చేయవచ్చట. తను డాన్స్ మాత్రం చస్తే చాలట. వేరే కోరికలు ఏమీ లేవట. అలా అయితే నెలకు ఇద్దరూ కలిసి సంపాదించేదానికంటే ఎక్కువ ఇస్తాడట. అంతా చెప్పి "అయిడియా ఎలా వుంది? ఇక పదిమంది ముందూ డాన్సు చేసే ఖర్మ తప్పతుంది. ఎవరైనా చూస్తారన్న భయమూ వుండదు. అఫ్‌కోర్స్, నేనూ ఖాళీగా కూర్చోనక్కో. మనకు అదనంగా

వచ్చే డబ్బుతో వ్యాపారం ఏదైనా పెడతాను. రెండు మూడేళ్ళలో నువ్వు ఇదీ మానేయొచ్చు" అన్నాడు.

"అంటే డాన్సు చేయడం మాత్రం చాలంటారా? హోటల్లో చేసినట్టుగానే కదా?" అంది కోపం దాచుకుంటూ.

అతను భయపడుతూనే "అంతకంటె కాస్త ఎక్కువ. ఒంటిమీద ఏదైనా వుంటే ఆయనకిష్టం వుండదట" అని అంటూనే "చూడడమే తప్ప చెయ్యి వేయడట" అన్నాడు.

"నన్ను ఆలోచించుకోనివ్వండి" అంటూ చెప్పి అక్కడ్నించి వచ్చేసింది తను. మొగుడు ఇంతక దిగజారేడన్నమాట. దగ్గర ఎవరూ లేనప్పుడు ముసలాడు ఏదైనా అఘాయిత్యం చేస్తే? అసలు హోటల్లోనే అందరిముందూ కోతిలా గెంతుతాడు. ఇక ఏకాంతంలో దొరికితే ఎంతకైనా తెగించవచ్చు. ఇవన్నీ మొగుడి ఊహకు అందవా? అందకేం? అయినా ఫర్వాలేదు. డబ్బు వస్తే చాలు. తనూ ఈమధ్య గమనిస్తోంది. చేతిలో డబ్బు ఆడేసరికి తాగుతున్నాడు. పాటలు పాడే ఓ అమ్మాయికి డబ్బిస్తుంటాడని తోటి డాన్సరు ఒకామె తనతో చెప్పింది. అంటే డబ్బు పెరిగినకొద్దీ దుర్వ్యసనాలు పెరుగుతాయన్నమాట.

రేపు ముసలాయన వల్ల ఇంకా డబ్బు వస్తే మరో ఇద్దర్ని చేరదీస్తాడు. ఇటువంటి మనిషితో కాపురం చేయడం బుద్ధితక్కువ. తనను మాటలతో మభ్య పెట్టి, ఎంతకైనా దిగజారుస్తాడు. కానీ తనకు వేరే మార్గం ఏముంది? గిరి తన కాళ్ళావేళ్ళాపడ్డాడు ఆనాడు. తను నీతులు చెప్పి దూరం చేసుకుంది. కాలచక్రాన్ని వెనక్కు తిప్పగలిగితే? గిరికి ఇంకా తనమీద ఆ అభిప్రాయం వుందా?

గిరికి పోస్టింగు ఆర్డరు వచ్చిన సందర్భంలో కాంప్లెక్సులో అందరికీ పార్టీ ఇచ్చాడు. రాజమ్మ పక్కకు పిలిచి చెప్పింది– "నేను నీకు పార్టీ ఇస్తాను. పార్టింగ్ గిఫ్ట్‌గా ఇవాళ రాత్రి నీకోసం డాన్సు చేస్తాను. వస్తావా?" అంది. గిరి కళ్ళు చెమ్మగిల్లాయి "అంత అదృష్టమా నాకు" అన్నాడు వడు. అదృష్టాన్ని అందుకోవడానికి రాత్రి వచ్చాడు కూడా.

రాజమ్మ ఆ రాత్రిలాగే దుస్తులు వేసుకుని గిరి కోసం ఆడింది. గిరి ఆర్తిగా ఆమెకేసి కళ్ళప్పగించి చూస్తూ కళ్ళతోనే ఆమె అందాల్ని జుర్రుకున్నాడు కానీ అసభ్యంగా ప్రవర్తించలేదు. రాజమ్మకు అతని గురించి ఎలా అంచనా వేయాలో తెలియక ఆలోచిస్తూనే బ్రా తీసేస్తూ గిరున తిరుగుతుండగానే ఆమె పాదం మూలనున్న పెట్టె అంచున తగిలింది. "అబ్బా" అంటూ పాదం పట్టుకుని కూలబడింది.

గిరి పరిగెట్టుకు వచ్చాడు. పాదం పట్టుకున్నాడు 'ఏమయింది' అంటూ.

"కనుకు దెబ్బ తగిలింది. కాలు నరం జివ్వున లాగేస్తోంది. ఆ చీలమండనుంచి కాలు పొడుగూతా పైదాకా కాస్త రాద్దూ" అని బతిమాలింది రాజమ్మ. అతను చెయ్యి కొంతదాకా తీసుకు వచ్చాక సంకోచిస్తుంటే "మూలలదాకా రావాలి. గట్టిగా రాస్తే తప్ప నొప్పి తగ్గదు" అని ఓ అయిదు నిమిషాలు రాయించుకుని 'ఆగు' అని కాలు విదిలించి చూసింది. అప్పటిదాకా తలవంచుకుని వున్న అతని దృష్టి ఆమె విదిలించడంతో ఊగులాడిన పొంగులపై పడింది.

ఆమె అదేమీ పట్టించుకోనట్టు "నొప్పి ఇంకా తగ్గలేదు. తగ్గకపోతే ఇంకో పదిహేను రోజులదాకా డాన్సు చేయడానికి వుండదు. మా ఆయన ఊరుకోడు. చంపేస్తాడు" అంటూ కన్నీళ్ళు పెట్టుకుంది. అతను 'ఏడవకండి' అంటూ కళ్ళు తుడిచాడు. బుగ్గలు తుడిచాడు. "కన్నీళ్ళు పడ్డచోటల్లా తుడవగలవా?" అందామె. అతను ఆమె పాలిండ్లపై జారుతున్న కన్నీళ్ళకేసి దీర్ఘంగా చూశాడు కానీ చెయ్యివేసే ప్రయత్నం చేయలేదు. మళ్ళీ కాలురాయడం మొదలుపెట్టాడు.

కాస్సేపాగి "మా ఆయన ఏమంటాడోనని తలచుకుంటే భయంతో గుండెలవిసిపోతున్నాయి తెలుసా" అంటూ గుండెలమీద చెయ్యి వేసుకుంది. "అవును తెలుస్తోంది" అంటూ ఎగసెగసి పడుతున్న ఛాతీకేసి చూశాడతను.

"వెర్రివాడిలా వున్నావే. గుండె చప్పుడు అలా తెలుస్తుందా? గుండెకు చెవి ఆన్చి వినాలి. రా" అంటూ అతని తలను తన దగ్గరకు లాక్కుంటూ "ముందే చెప్తున్నా, తలకాయ అక్కడ వుంది కదాని వేషాలేస్తే ఒప్పుకోను" అంది.

అతను బిగుసుకుపోయి "వేషాలంటే ఎలాంటి వేషాలు?" అన్నాడు.

ఆమె తొట్రుపడింది.

"అదే, అందుబాటులో వున్నవాటిని చప్పరించడం, 'కొర కడం' లాంటివి"

"అయితే వద్దులెండి. ఆలా చేసి మిమ్మల్ని నొప్పించడం కంటె ఇలా వాటికేసి చూస్తూ వుంటేనే బాగుంది"

"అబ్బ, అలా చూస్తుంటే నాకు సిగ్గేస్తోంది బాబూ" అంటూ ఆమె రెండు చేతులా రొమ్ముల్ని కప్పుకుంది.

"కప్పుకున్నా ఏం లాభం? అంత పెద్దగా వుంటే? వేళ్ళ సందుల్లోంచి ఏవో తొంగిచూస్తున్నాయే" అన్నాడు అతను.

"అది సరే, కింద నీ చెయ్యి ఏం చేస్తోంది? ఒంటిమీద వున్న ఆ ఒక్క గుడ్డ పీలిక కూడా వుంచవా?" అంది.

"ఉంచకపోతే ఏమవుతుంది?" అన్నాడు అతను అమాయకత్వం మొహంమీదనుంచి తుడిపివేయకుండా.


"దేవుడు మూడో చెయ్యి ఇవ్వలేదేమని తిట్టుకుంటాను"

"పోనీ వాది అరువడగవచ్చుగా" అన్నాడతను అదే ముఖంతో. అతని గడుసుతనం ఆమెకు అప్పటికి అర్థమయింది. "అమ్మదొంగా" అంటూ రెండు కాళ్ళూ అతని చెరో భుజం మీదా వేసి ముందుకు లాగింది. అతను వచ్చి ఆమెమీద విరుచుకుపడ్డాడు. నిమిషాల్లో కబళించాడు.

అరగంట పోయాక అతను ఆమె చెవి కొరుకుతూ చెప్పాడు– "నీకో రహస్యం చెప్పనా? మీ ఆయన్ని క్లబ్బులో చూసి వాకబు చేశా. అతని నిజ స్వరూపం నీకు తెలియాలనే మా ఫ్రెండుని ఆ ముసలాయన రిప్రజెంటేటివ్‌గా అతని దగ్గరకు పంపాను. ముసలాయనకు అసలీ గొడవే తెలియదు. నీకు భర్తపై అసహ్యం వేసింది కాబట్టే నా వద్దకు వచ్చావు. వచ్చేవారం నేను వెళ్ళి డ్యూటీకి రిపోర్టు చేస్తాను. నువ్వూ నాతో వచ్చేస్తున్నావు. పెళ్ళి ఆ ఊళ్ళోనే. సరేనా?"

సమాధానంగా ఆమె "అమ్మదొంగా" అంటూ అతని ఒళ్ళంతా కొరికిపెట్టింది.

ఇదీ రాజమ్మ కథ. ఆర్నెల్ల తర్వాత వచ్చేసరికి మరొకరు...



రేడియో సైజు కలర్ టి.వి.
కేవలం రూ. 300/-లకే
ఆకర్షణీయమైన
జపాన్ మోడల్
8 సం.లు గ్యారంటీ
మా స్కీముద్వారా కేవలం
రూ. 300/-లకే లభ్యం.
పోస్టేజి అదనం
AJAY TRADING COMPANY (A)
P.O LALBIGHA (GAYA)